విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, ఆగస్టు 2025

నేడు స్థానిక ప్రజాప్రతినిధులకు మండలస్థాయి శిక్షణ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులకు 13న ఒక్కరోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి మంగళవారం తెలిపారు. జడ్పీ సీఈఓ ఆదేశాల మేరకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లో భాగంగా పంచాయతీ అభివృద్ధి రంగాల ప్రాముఖ్యతను తెలియజేయుటకు ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరము నందు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుం దన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు.

రోడ్డుపైనే బోరు..

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణం లోని 16వ వార్డు గుద్దేటి వీధిలో వాటర్ ప్లాంట్ కొరకు రోడ్డు పైనే బోరు వేసారు. విద్యుత్ మోటార్‌ను కూడా పైనే బిగించారు. దీంతో ఆ రహదారిపై వెళ్లే వాహనాలకు ఇబ్బందిగా మారింది. పలుమార్లు ఆ కాలనీవాసులు ఈ సమస్యను అధి కారుల దృష్టికి తీసుకువచ్చి నప్పటికీ పరిష్కారం కాలేదు. 16 ఏళ్లుగా ఉన్న ఈ సమస్యను ఈవో ప్రకాష్ నాయుడు దృష్టికి తీసుకు రావడంతో తక్షణమే స్పందించిన ఆయన గ్రామపంచాయతీ సిబ్బందిని పంపి బోరును భూమి లోపల ఏర్పాటు చేయించారు. రహదారిపై వాహనాలు వెళ్లేందుకు ఇబ్బంది తొలిగి పోయింది. దీంతో కాలనీ వాసులు కొత్తి మీర వెంకట సుబ్బారెడ్డి, లాలాపేట మోహన్ రెడ్డి, చాకలి మద్దిలేటి, గోపి, నాగేంద్ర లతో పాటు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి పనులు త్వరత గతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు త్వరత గతిన పూర్తి చేయాలని రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు పట్టణంలోని కాజీవాడ కాలనీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రహదారుల అభివృద్ధి - పురోగతి పనులను ప్రత్యక్షంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రూ.1.27 కోట్లతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులకు సంబంధించి ఇప్పటికే దాదాపు 50 శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లా డుతూ మిగిలిన అభివృద్ధి పనులను ఒక నెల వ్యవధిలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ డిఈ నాగ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, పీఏలు మురళీ మోహన్ రెడ్డి, రామలింగారెడ్డి, అత్తర్ ఖువం పాల్గొన్నారు.

టీడీపీ నేత ఎదుర్ల మృతి.. ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఎదుర్ల నాగేశ్వరావు గుండెపోటుతో మృతి చెందగా ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమ అఖిలప్రియ ఆమె భర్త భార్గవర్ రామ్ దంపతులు నివాళులు అర్పించారు. భౌతికకాయంపై పూల మాలవేసి నివాళులులు అర్పించి గడిచిన శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లో భూమా కుటుంబ విజయం కోసం చేసిన కృషిని కొని యాడారు. ఎదుర్ల నాగేశ్వర రావు కుటుంబానికి భూమా కుటుంబం, పార్టీ అండగా ఉంటుందని భూమా అఖిలప్రియ భర్త భార్గవ్ రామ్ దంపవతులు ఓదార్చారు. మృతి చెందిన ఎదురులేని నాగేశ్వరరావు సీనియర్ కళాకారునిగా మండల ప్రభుత్వ చౌక దుకాణం డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులుగా కాపు సామాజిక నేతగా, టిడిపి నాయకునిగా సమాజంలో మంచి గుర్తింపు కలిగి ఉన్నారని, ఆయన లేనిలోటు తీర్చలేనిదని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు నాయకులు, ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

రోడ్లు, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-పాణ్యం: భూపనపాడు గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పాణ్యం మండలం, భూపనపాడు గ్రామంలో డ్రైనేజీ,సిమెంట్ రోడ్లను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ భూపనపాడు గ్రామంలో డ్రైనేజీ కాలువలు దెబ్బతిని మురికి నీరు అంతా రోడ్లపైకి వస్తుందని రోడ్లు పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు అర్జీ సమర్పించడం జరిగిందన్నారు. దీంతో నేడు భూపానుపాడు గ్రామాన్ని సందర్శించడం జరిగిందని, ఈ గ్రామంలో డ్రైనేజీ కాలువలు, సిమెంట్ రోడ్లు నిర్మించి ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ప్రస్తుత వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆ గ్రామ ప్రజలకు కలెక్టర్ తెలిపారు.

విద్యార్థులు పౌష్టికహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - వెలుగోడు: నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వెలుగోడులోని లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగేశ్వరావు మాట్లాడుతూ పిల్లలు కిశోరీలు పోషకాహార లోపం వలన రక్తహీనత, నీరసం అనారోగ్యం, శారీరక మానసిక సమస్యలను ఎదుర్కొంటారని, టాబ్లెట్ ఆల్బెండజోలు తీసుకోవడం వలన ఈ సమస్యలను నివారించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మధు సూదన్ రెడ్డి, శ్రీదేవి, ఎంఎల్‌హెచ్‌పి సౌందర్య, చంద్రకళ, భారతి పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్

విశాలాంధ్ర-పాణ్యం : ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి నూతన ధర్మకర్తల మండలి నియామకమునకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ఆలయ ఈవో రామకృష్ణ మంగళవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబర్ 861 కమిషన్ దేవాదాయ శాఖ సిఓఈ 12026(31)/ 8/2025 మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. నేటి నుండి ధర్మకర్త నియామకం నిమిత్తం ఆసక్తి గలవారు 20 రోజులలోపు తమ దరఖాస్తును దేవస్థానము కార్యాలయ పని వేళల యందు సమర్పించాలన్నారు.

టాలీ ఆటో ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్: మండలంలోని పలుకూరు గ్రామ సమీపంలో ఇద్దరు వ్యక్తులు బైక్ మీద నిలబడి ఉండగా, టాలీ ఆటో ముందున్న వాహనాన్ని క్రాస్ చేయబోయి బైక్ మీద కూర్చున్న వ్యక్తిని ఢీకొనడంతో అతను ఎగిరిపడి కటింగ్ రాళ్లపై పడటంతో తలకు తీవ్ర గాయమై మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి బైలపాటి మధు, తిరుపాలమ్మ కుమారుడు చరణ్ (19)గా గుర్తింపు, ఇతను బుడగ జంగాల కాలనీ సంజీవనగర్ బేతంచర్ల వాసిగా గుర్తించారు. నందివర్గం ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాంట్రాక్టర్ తప్పిదాల వల్లే చెరువుకు గండి.. మాజీ ఎమ్మెల్యే

రైతులు ఆందోళన చెందవద్దు

విశాలాంధ్ర- మిడుతూరు: జలకనూరు మద్దిగుండం చెరువుకు 2018 సంవత్సరంలో నీరు చెట్టు కింద పనులు చేపట్టిన కాంట్రాక్టర్ తప్పిదాల వల్లనే చెరువుకు గండి పడిందని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం జలకనూరు మద్దిగుండం చెరువుకు గండిపడిన ప్రదేశాన్ని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చుట్టుపక్కల గ్రామాలకు సాగు, తాగు నీరు అందిస్తుందని, 2800 ఎకరాలకు, అదనంగా అనధికారికంగా 2 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తుందన్నారు. 2018 లో నీరు చెట్టు కింద చెరువుకు మరమ్మతులు చేపట్టే సమయంలో లోకల్ కాంట్రాక్టర్, అప్పటి తాలూకా నాయకులు నాసి రకపు పనులు చేపట్టి బిల్లులు నొక్కేశారని, తూము పక్కన అటు ఇటు బంక మట్టితో నాసి రకంగా పనులు చేపట్టడం వల్లనే చెరువుకు గండి పడిందని విమర్శించారు. ప్రస్తుతం మద్దిగుండం చెరువుకు రూ.7 కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులు దుర్వినియోగం చేయకుండా రైతులను సంఘటితం చేసుకొని అవినీతికి చోటు లేకుండా ప్రణాళిక బద్ధంగా చెరువు తూము పక్కన రింగు బండ్ పటిష్టంగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మైనర్ ఇరిగేషన్ ఈఈ ప్రసాదుకి సూచించారు. మద్దిగుండం చెరువుకు పడిన గండి విషయాన్ని ఎంపీ బైరెడ్డి శబరి, సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి చెరువుకు రింగు బండ్ పటిష్టంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఈ బసవరావు, ఏఈ వేదనారాయణ, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, నాయకులు గుండం స్వామి రెడ్డి, కోనేటమ్మ పల్లె రఘురామిరెడ్డి, మురళీధర్ రెడ్డి, సత్యం రెడ్డి, కేశవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందని రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల కోసం ఉచిత విద్యుత్ ప్రకటించిన సందర్భంగా నాయి బ్రాహ్మణుల కృతజ్ఞతా కార్యక్రమం నిర్వహించగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి నాయి బ్రాహ్మణులు ఘన స్వాగతం పలికారు. మంత్రి నాయి బ్రాహ్మణ సోదరులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గతంలో ఉన్న 150 యూనిట్లు ఉచిత విద్యుత్ ను 200 యూనిట్లకు పెంచడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ ప్రస్తుతం అదనంగా 100 కోట్లు అదనపు భారం పడుతుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే దేవాలయాల్లో కేశఖండన చేసే నాయి బ్రాహ్మణుల జీతాలను రూ.25వేలు పెంచామన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల సంఘం నాయకులు శ్రీరాములు, నాగ మధు, వెంకట బాబు, రామ మద్దిలేటి పాతపాడు సర్పంచ్ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, భూషన్న, కృష్ణ నాయక్, నారాయణరెడ్డి, రామ శేఖర్, రాయలసీమ సలాం, అత్తర్ కలాం తదితరులు పాల్గొన్నారు.

అల్ట్రాటెక్ నిర్వాహకంతో దెబ్బతిన్న పంటలు

పెద్ద వంకకు అడ్డంగా వేసిన మట్టిరోడ్డు తెగి వరద పోటు

చర్యలు తీసుకోవాలంటున్న అన్నదాతలు



విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ నిర్వాకంతో రైతులకు కన్నీరు మిగులుతున్నది. రాకపోకల కోసం అల్ట్రాటెక్ నిర్మిస్తున్న కొత్త మట్టి రోడ్డు భారీ వర్షాల దాటికి తెగిపోవడంతో ఒకేసారి వరద పంటల పై పడి దెబ్బతిన్నాయి. చిని చెట్ల మీదుగా ప్రవహించడంతో చెట్లు వేర్లతో సహా నేలపై పడడంతో పాటు పొలంలోకి భారీగా రాళ్ల రప్పలు కుప్పలుగా చేరాయి. మండలంలోని పెట్నికోట గ్రామ పరిధిలో అల్ట్రాటెక్ యాజమాన్యం నూతన సిమెంట్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నది. నిర్మాణంలో ఉన్న ఫ్యాక్టరీ లోకి రాకపోకల కోసం ఇటిక్యాల ప్రధాన రహదారి నుండి కొత్త మట్టి రోడ్డును నిర్మిస్తున్నది. మార్గ మధ్యలో పెద్ద వంకకు అడ్డంగా మట్టి రోడ్ ను వేయడంతో ఈనెల 10వ తేదీన కురిసిన భారీ వర్షానికి రోడ్డు తెగిపోయి భారీ ఎత్తున వరద నీరు పంట పొలాల మీదుగా ప్రవహించింది. వంకలోని నీరు ఎప్పటికప్పుడు తరలిపోయే విధంగా బ్రిడ్జిని నిర్మించి ఉంటే ఈ దుస్థితి నెలకొనేది కాదని రైతుల ఆరోపిస్తున్నారు. ఒకేసారి మట్టి రోడ్డు తెగిపోయి పొలాల పైకి రావడంతో పొలాల కట్టలు తెగి పోవడంతో పాటు సాగు చేసిన పంటలు, దెబ్బతిన్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. చేతికి వచ్చిన చీని పంట వరద ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు రైతు మద్దిలేటి రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్ట్రాటెక్ చేసిన నిర్వాకంతో పంట పొలాలతోపాటు ఇండస్ట్రియల్ పార్కులోని బ్రిడ్జిలు దెబ్బ తినడంతో పాటు ప్రధాన రహదారి దెబ్బతిన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రైతులను కాపాడాలని కోరుతున్నారు.

మా పొలాలను అధికారులు సిమెంట్ ఫ్యాక్టరీకి లీజుకు ఇచ్చారు

విశాలాంధ్ర - బనగానపల్లె : మా పొలాలను అధికారులు మా అనుమతి లేకుండా మా సంతకాలు లేకుండా యనకండ్ల సిమెంట్ ఫ్యాక్టరీకి లీజుకి ఇచ్చారని రైతులు వాపోయారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎర్రగుడు గ్రామానికి చెందిన రైతులు తాహసీల్దార్ నారాయణరెడ్డి కలిసి రైతులు తమ సమస్యను వెళ్ళబుచ్చారు. అనంతరం రైతులు మాట్లా డుతూ ఎర్రగుడు గ్రామానికి చెందిన 35 మంది రైతులకు సంబంధించిన 90 ఎకరాలు భూమి రైతులు అనుమతి లేకుండా సంతకాలు లేకుండా అధికారులు సిమెంట్ ఫ్యాక్టరీకి లీజుకి ఇవ్వడం జరిగిందని వాపోయారు. మూడు నెలల క్రితం ఒక రైతు తన పొలాన్ని విక్రయించేందుకు వెళ్ళగా ఈ బాగోతం బయట పడిందన్నారు. అప్పటినుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నామన్నారు. అధికారులు ఒకరి మీద ఒకరు నెపం వేసుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాడు తహసీల్దార్ నారాయణ రెడ్డిని కలవగా మైనింగ్ ఏడికి ఉత్తరం రాయడం జరిగిందని, ఆయన ఇంతవరకు స్పందించలేదని, మరలా ఉత్తరం రాయడం జరుగుతుందని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. మాకు న్యాయం జరగకపోతే సిమెంట్ ఫ్యాక్టరీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

వాలీబాల్ పోటీల్లో అనంత విద్యార్థినిల ప్రతిభ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : క్రీడా దినోత్సవం సందర్భంగా ఈనెల 7వ తేదీన నంద్యాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఆసియా, రుక్సానా, స్వాతి పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారు. ఈనెల 17,18,19వ తేదీలలో తిరుపతిలో జరిగే జోనల్ స్థాయి బాలికల వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా అనంత విద్యాసంస్థల అధినేత రామ సుబ్బారెడ్డి విద్యార్థినిలను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభయ ఆంజనేయ స్వామికి విశేష పూజలు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : ఉయ్యాలవాడ మండలంలోని ఆర్.జంబుల దిన్నె గ్రామం మెట్ట వద్ద ఉన్న అభయ ఆంజనేయ స్వామి కి శ్రావణమాసం మంగళవారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేకం, అలంకరణ , పంచామృత అభిషేకం, కుంకుమ సింధూర అర్చనలు, ఆకు పూజలు చేశారు. ఆళ్లగడ్డ కు చెందిన చిట్టిపు వెంకటేశ్వరరెడ్డి, పద్మావతి దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఆలయ అర్చకులు మీ కీర్తి లక్ష్మణ స్వామి స్వామి వారికి చిట్టిపు వెంకటేశ్వర రెడ్డి దంపతులు స్వచ్ఛమైన ఆవునెయ్యి తో చేసిన 108 వడలతో వడమాలను సమర్పించారు.

ఉపాధి హామీ పనుల్లో భారీగా అక్రమాలు

విశాలాంధ్ర - ప్యాపిలి: ప్యాపిలి మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో 2024-25లో చేపట్టిన ఉపాధి హామీ పనుల్లో పలు అవినీతి, అక్రమాలు జరిగినట్లు సోషల్ ఆడిట్ బృందం సభ్యులు గుర్తించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మంగళవారం సోషల్ ఆడిట్ ఓపెన్ ఫోరం నిర్వహించారు. డ్వామా పీడీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సోషల్ ఆడిట్ బృందం సభ్యులు సోషల్ ఆడిట్లో వెలుగు చూసిన అక్రమాలను చదివి వినిపించారు. మండలంలో మొత్తం 19 కోట్లతో వివిధ రకాల పనులు చేపట్టగా రూ. 84,830 కి లెక్క తేలలేదు. దీంతో తక్షణమే బాధ్యుల నుంచి పై మొత్తాన్ని రికవరీ చేయాలని డ్వామా పీడీ ఆదేశించారు. రూ.25 లక్షలకు సంబంధించిన చెల్లింపుల వివరాలు నమోదు చేయనట్లు అధికారులు గుర్తించారు. 15 రోజుల్లో రూ.25 లక్షలకు సంబంధించిన వివరాలు ఎం బుక్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డిడిఓ నరసింహారెడ్డి, డివిఓ అన్వర బేగం, ఎస్‌టిఎం కోనయ్య, ఎన్ఆర్‌పి చంద్రమోహన్, ఏపీవోలు రమణ, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: రాష్ట్రంలోని సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ 200 యూనిట్ల వరకు అమలు చేస్తూ నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా నంద్యాల నాయీ బ్రాహ్మణ సోదరుల ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని 28వ వార్డు, 36 వ వార్డు నందు నిర్వహించిన ముఖ్యమంత్రికి పాలాభిషేకం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చిరు వ్యాపారులను ప్రోత్సహిస్తూ సామాజిక సమానత్వం సాధించడానికి నాయి బ్రాహ్మణ సోదరుల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేస్తూ చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నాయి బ్రాహ్మణ సమాజం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణుల జీతాలను రూ.25 వేలకు పెంపుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 వేల సెలూన్ షాపులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించునున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, టీడీపీ ఇంచార్జ్ రామమద్దయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎవిఆర్ ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ కొండారెడ్డి, దూదేకుల దస్తగిరి, ఉప్పరి సురేష్, మున్సిపల్ కౌన్సిలర్ దూదేకుల జైనాబీ, మాజీ కౌన్సిలర్ కృపాకర్, మిద్దెహుస్సేని, మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి చందు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా సమితి సభ్యుడు సంజీవులు, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు బాలకృష్ణ పాల్గొని పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ బనగానపల్లె మండల కార్యదర్శి చందు, మండల సహాయ కార్యదర్శి ప్రశాంత్ ఏఐఎస్ఎఫ్ నాయకులు మనోజ్, మతేష్, రమేష్, షాషావలి, మహేంద్ర, అర్జున్, జగన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నందికొట్కూరు: పట్టణంలో ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవం సందర్భంగా తాలూకా సమితి అధ్యక్షులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, పటేల్ సెంటర్ నందు ఏఐఎస్ఎఫ్ పతాకావిష్కరణ గావించడం జరిగింది. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు మహానంది తాలూకా నాయకులు ఆనంద్ కిరణ్, చందు విద్యార్థులు పాల్గొన్నారు.

అధిక ధరలను అరికట్టాలి

విశాలాంధ్ర - రుద్రవరం : వ్యవసాయ రైతులకు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ దీనిపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు, మండల కార్యదర్శి గురెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి సుమతికి అధిక ధరలను అరికట్టాలంటూ రైతు సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రైతులకు సరఫరా చేసే యూరియాను రైతు సేవ కేంద్రాలలోనే పంపిణీ చేయాలని అన్నారు. రైతు కేంద్రలలో రైతులకు యూరియాను నిర్లక్ష్యంగా పంపిణీ చేయడంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. సంబంధిత అధికారులు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్న దుకాణాలపై తక్షణమే చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నరేష్, రైతులు నరసింహారెడ్డి, నారాయణ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.వేణుగోపాల్ మాట్లాడుతూ ఒకప్పుడు పుస్తకం కొనడానికి డబ్బులు లేక పోతే లైబ్రరీల బాట పట్టేవారని, ప్రస్తుతం సాంకేతిక విప్లవం విద్యార్థులను లైబ్రరీ నుంచి దూరం చెసిందన్నారు. గ్రంథాలయ అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్ డా. గంగన్న మాట్లాడుతూ భారత దేశంలో అకాడమిక్ లైబ్రరీలతో పాటు పబ్లిక్ లైబ్రరీలకు కృషి చేసిన రంగనాథన్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా నిర్వహించుకుంటామన్నారు. అధ్యాపకులు నాగ మస్తాన్, గాయత్రి, డా.వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ కార్యకర్త మృతి

విశాలాంధ్ర - నంద్యాల : సీపీఐ సీనియర్ కార్యకర్త గుండం మీది సుంకన్న మంగళవారం మృతి చెందారు. డోన్ మండల పరిధిలోని ఇందిరాంపల్లి గ్రామానికి చెందిన గుండం మీది సుంకన్న గత కొన్నేళ్ల నుండి సీపీఐలో కొనసాగుతున్నారు. అనారోగ్యంతో మృతి చెందడంతో డోన్ మండల మాజీ కార్యదర్శి పులిశేఖర్, మండల కార్యదర్శి బి.నారాయణ, సహాయ కార్యదర్శి హుస్సేన్ పీరా, నాయకులు వరద రాజులు, రాంబాబులు మృతి దేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి, కుటుంబాన్ని ఓదార్చారు. కుటుంబానికి సీపీఐ అండగా ఉంటుందన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి, అధిక దిగుబడులు రాబట్టాలని నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు తెలిపారు. మంగళవారం నంద్యాల మండలంలోని చాపిరేవుల, పాండురంగాపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆధునిక పద్ధతులు, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాల లింగమయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది మౌనిక పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

విశాలాంధ్ర - పాములపాడు : రాష్ట్రంలో రైతుల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని జూటూరు గ్రామంలో టిడిపి నాయకులు హాఫీజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఏడాదికి రైతులకు పెట్టుబడి సాయంగా రూ.20 వేలు అందిస్తుందన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. టిడిపి నాయకులు మధు కృష్ణ, రామసుబ్బయ్య, రామకృష్ణ, బషీరు, గోపాల్ రెడ్డి,శివానందరెడ్డి సుకూర్ బాష, ఈశ్వరయ్య గొల్ల రాజు లోకేష్ పూజల శివరామిరెడ్డి, పూజల నాగిరెడ్డి, నాగేష్, మొహిద్దీన్ బాష, మల్లికార్జున రైతులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కొరకు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: మహిళలలో ఆత్మస్థైర్యం నింపడంతో పాటు అపాయం ఎదురైనప్పుడు స్వీయ రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జయరాములు ఆధ్వర్యంలో నంద్యాల నేషనల్ జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ నందు అమ్మాయిలకు ఆత్మరక్షణ కొరకు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల సబ్ డివిజన్ ఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ అమ్మాయిలకు జీవితంలో ఏదైనా సాధించాలి అనుకుంటే తమలో తాము సెల్ఫ్ ఇంట్రెస్ట్ పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారిలో ప్రేరణ కల్పించారు. కార్యక్రమంలో నేషనల్ కాలేజ్ చైర్మన్ డా.ఇంతియాజ్ అహ్మద్, ప్రిన్సిపాల్ వేణు గోపాల్, మహిళ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర- మిడుతూరు: ఆదివారం రాత్రి నుండి సోమవారం తెల్లవారు జాము వరకు కురిసిన భారీ వర్షానికి జలకనూరు మద్దిగుండం చెరువుకు తూము పక్కన గండి పడింది. ఈ విషయం తెలుసుకున్న నంద్యాల జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మంగళవారం మద్ది గుండం చెరువు గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మద్దిగుండం చెరువు గండి పడడం వలన నష్టపోయిన రైతుల వివరాలను నివేదిక రూపంలో అందజేయాలని, చుట్టుపక్కన గ్రామాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని తహసిల్దార్ శ్రీనివాసులుకు ఆదేశించారు. చెరువుకు మరమ్మతులు త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ ఈ ఈ వెంకటేశ్ ప్రసాద్, డిఇ బసవరాజు, వేదనారాయణ, ఇన్చార్జ్ ఎంపీడీవో సురేష్ కుమార్, ఏవో పీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చింతలచెరువు ఉన్నత పాఠశాల విద్యార్థులచే హర్ ఘర్ తిరంగా ర్యాలీని మంగళవారం నిర్వహించారు. స్థానిక సచివాలయ వెల్ఫేర్ భార్గవ్, ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. పీడీ దాదా పీర్ ఏఎన్ఎం మాధవి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి, రాబోయే మూడు దశాబ్దాల పాటు ఎలాంటి తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజారోగ్య సాంకేతిక, గ్రామీణ తాగునీటి సరఫరా, జలవనరుల శాఖల అధికారులతో పాటు నగరపాలక ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగర సమీప ప్రాంతాల్లో ఉన్న నీటి ప్రాజెక్టులు, నదులు, రిజర్వాయర్లకు సంబంధించి నీటి వనరులపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పరిధి రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో రాబోయే మూడు దశాబ్దాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అమృత్ 2.0లో భాగంగా మున్సిపల్, ప్రజారోగ్య సాంకేతిక, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ, జలవనరుల శాఖలతో అధికారులతో సమన్వయ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా మూడు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. తుంగభద్ర నది, హంద్రీ నది, గోరుకల్లు రిజర్వాయర్‌లపై ప్రాజెక్టుల నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించాలని కమిషనర్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ప్రజారోగ్య సాంకేతిక శాఖ ఆర్.రాంమోహన్ రెడ్డి , జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ డిఎస్ఈ వి.అమల, పి.డబ్లు. ఎన్.ప్రసాద్ రావు, మున్సిపల్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈలు గిరిరాజ్, నరేష్, క్రిష్ణలత, ఏఈ జనార్ధన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆరాధన సప్తరాత్రోత్సవాల్లో భద్రత ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర - మంత్రాలయం: మంత్రాలయంలో కొలువైన శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ సప్త రాత్రోత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన మహా రథోత్సవంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ఫాల్కన్ వాహనం, డ్రోన్ కెమెరాలు, బాడీ ఒన్ కెమెరాలు, సీసీ కెమెరాల వంటి తదితర భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పీఠాధిపతితో జిల్లా ఎస్పీ మాట్లాడారు. పీఠాధిపతి జిల్లా ఎస్పీని ఆశీర్వదించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దాదాపు 315 మంది పోలీసు బలగాలతో ఉత్సవాలలో భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం శ్రీమఠంలో క్యూ లైన్, దేవాలయ ప్రాకారం, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రాఘవేంద్రస్వామి మహారథోత్సవం సజావుగా జరగుతుండడం పట్ల జిల్లా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీతో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజమూర్తి, మంత్రాలయం సిఐ రామంజులు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై వేణుగోపాల రాజు, మంత్రాలయం ఎస్సై శివాంజల్, శ్రీ మఠం అధికారులు ఉన్నారు.

ఎల్లెల్సీ గెస్ట్ హౌస్ కంప చెట్లే ప్రహరీ గోడ

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుంద గెస్ట్ హౌస్ ఆవరణంలో మే నెలలో వీచిన గాలికి, కురిసిన భారీ వర్షానికి చెట్టు ప్రహరీ గోడ మీద పడడంతో ప్రహరీ గోడ పాక్షికంగా కూలిపోయింది. ప్రహరీ గోడ మీద చెట్టు పడి ప్రహరీ గోడ కూలిపోవడమే కాక రోడ్డుకు అడ్డంగా పడింది. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అధికారులు వెంటనే చెట్టును రోడ్డుమీద తొలగించడంతో రాకపోకలు యధావిధిగా కొనసాగాయి. తుంగభద్ర బోర్డు కు కోట్లాది రూపాయల నిధులు ఉన్నప్పటికీ అధికారులు కూలిన పాక్షిక ప్రహరి గోడలు మరమ్మతు చేయలేకపోయారని ప్రజలు మంగళవారం తెలిపారు. ప్రహరీ గోడ కూలడం వల్ల పశువులు, కోళ్లు, పందులు వచ్చి గెస్ట్ హౌస్ ఆవరణాన్ని అపరిశుభ్రంగా చేస్తున్నాయని సెక్యూరిటీ గార్డులు తెలిపారు. గెస్ట్ హౌస్ ఆవరణంలో పశువులు, కోళ్లు, పందులు దూరకుండా కూలిన ప్రహరీ చోట ముళ్ళకంప చెట్లను నరికి అడ్డంగావేశామన్నారు. గెస్ట్ హౌస్ ఆవరణంలో వర్షానికి పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయని వీటిని తొలగించాలని ప్రజలు డిమాండ్ చేశారు. గెస్ట్ హౌస్‌తో పాటు ఎల్లెల్సీ, తుంగభద్ర ప్రాజెక్ట్ అధికారుల కార్యాలయాలు ఉన్నాయని, ఎల్లెల్సీ సిబ్బంది నివాస గృహాలు ఉన్నాయని అన్నారు.

మూతబడిన గజ్జే హళ్లిరైతు సేవ కేంద్రం

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలోని గజ్జ హళ్లిలో 12 రోజుల నుండి రైతు సేవ కేంద్రం మూతబడిందని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కేంచప్ప మంగళవారం ఆరోపించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా, అన్నదాత సుఖీభవ, ఇతర రైతుల సమస్యల కోసం రైతులు రైతు సేవ కేంద్రానికి వస్తే మూతబడిందని అన్నారు. రైతు సేవ కేంద్రం పని చేయకపోవడంతో రైతులు నిరాశ టొవెనుతిరిగి పోతున్నారని వాపోయారు. వర్షం సకాలంలో బాగా కురిసింది. రైతులు పంటల దిగుబడి కోసం అధికారుల సలహా సూచన కోసం వస్తే రైతు సేవ కేంద్రం మూతబడిందని, తాము ఎవరి సలహా సూచనలు పొందాలని రైతన్నలు ఆవేదన చెందుతున్నారన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వెంటనే రైతు సేవ కేంద్రం తెరిచి, అధికారులను అందు బాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని కపటి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం గ్రామ మాజీ సర్పంచ్, బిజెపి మండల నాయకుడు బిల్లేకల్ రాజు రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా ఆర్థిక సాయం అందజేశారు. రాజు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే చదువు వల్ల మాత్రమే సాధ్యమన్నారు. ప్రధానోపాధ్యాయుడు, టీచర్స్, బిజెపి నాయకులు ఉష రాజు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఉరుకుంద హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - కౌతాళం: ఉరుకుంద పుణ్యక్షేత్రమైన శ్రీ నరసింహ (ఈరన్న) స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం ఆలయ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి వాణి, ఆదోని దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్, వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగింది హుండీ ద్వారా ఎన్నడు లేని విధంగా ఈ శ్రావణమాసంలో రూ.1,33,56,261 రాగా, 3 గ్రాముల 400 మిల్లీగ్రాముల బంగారం, 32 కేజీల700 గ్రాముల వెండి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని భ్రమరాంబిక సేవా సమితి వారు ఆలయ సిబ్బంది, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

భక్తుల మధ్య కన్నుల పండుగగా మహారతోత్సవం

విశాలాంధ్ర - మంత్రాలయం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి 354 ఆరాధన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహా రథం స్వామి భక్తుల మధ్య కన్నుల పండుగ్గా నిర్వహించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ప్రస్తుత పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర స్వామి రాఘవేంద్ర స్వామి బృందావనానికి విశేష పూజలు నిర్వహించి, తదనంతరం మహా రాథోత్సవంపై ప్రహ్లాద రాయల విగ్రహాన్ని ఉంచి కనుల పండుగ మహా రథోత్సవాలు నిర్వహించారు. తిలకించేందుకు కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కౌతాళం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - కౌతాలం: స్థానిక పోలీస్ స్టేషను జిల్లా ఎస్పీ విక్రమ్ పార్టీ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌతాళం పోలీస్ అధికారులకు సూచనలను తెలిపారు ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని శాంతిభద్రతల పరిరక్షణకు నేర నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు స్టేషన్‌కు ఆశ్రయించినప్పుడు వారి సమస్యలను పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాలపై, మహిళ చట్టాలపై ప్రజలకు అవగాహన చేయాలన్నారు అనంతరం రికార్డులను తనిఖీ చేశారు పరిసరాలను గమనించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సిఐ అశోక్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

ఉరుకుంద క్షేత్రాన్ని సందర్శించిన ఎస్పీ: జిల్లా ఎస్పీ మంగళవారం నక్షత్రాన్ని సందర్శించి శ్రీ లక్ష్మీనరసింహ ఉరుకుంద (ఈరన్న) స్వామిని దర్శించుకున్నారు. వారికి డిప్యూటీ కమిషనర్ శ్రీమతి వాణి, ప్రధాన అర్చకులు స్వామి, పర్యవేక్షకులు వెంకటేష్ స్వాగతం పలికి పూలమాల శాలువాతో సత్కరించి ప్రసాదాలను అందించారు.

హెచ్ఐవీ, డ్రగ్ డీ అడిక్షన్‌పై అవగాహన

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని పుటకలమర్రి గ్రామ బస్టాండ్ సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు హెచ్ఐవీ, సుఖ వ్యాధుల పట్ల, డ్రగ్స్ డీ అడిక్షన్‌పై అవగాహన సదస్సు కార్యక్రమం చారు. మంగళవారం ఇంటర్నేషనల్ యూత్ డే ని పురస్కరించుకొని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సమీలా అధ్యక్షతన విద్యార్థులు, యువతకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జోనల్ సూపర్ వైజర్ హెచ్.రామాంజినేయులు పాల్గొని మాట్లాడుతూ ఎయిడ్స్, సుఖ వ్యాధుల పట్ల, డ్రగ్ డీ ఆడిక్షన్‌లపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం ముఖ్యమన్నారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయికి అలవాటు పడిన వారిని సన్మార్గంలో నడిపించడానికి డీ ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు, మానసిక వైద్యుల ద్వారా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. లింక్ వర్కర్ ఎం.సురేష్, వీడీ రాముడు పాల్గొన్నారు.

దేవిబెట్ట, కోటేకల్ కేంద్రాల్లో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర -ఎమ్మిగనూరు రూరల్ : మండలంలోని మంగళవారం కోటేకల్ మరియు దేవిబెట్ట రైతు సేవ కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ముదిరేపల్లి శివ శంకర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పంటలు వేసిన ప్రతి రైతు కూడా పంట నమోదు చేసుకోవాలి.పంట నమోదు చేయించకపోతే ప్రభుత్వ పథకాలైనా ఇన్సూరెన్స్, పంట నష్టము, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవన్నీ రైతులకు అందవని, ప్రతి రైతుకు పంట నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నర సింహుడు, వినోద్, వీఏఏ శ్రీనిధి, విహెచ్ఎ ఈరేష్ పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతోనే మెరుగైన ఆరోగ్యం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: నులిపురుగుల నివారణతోనే పిల్లలకు మెరుగైన ఆరోగ్యమని డాక్టర్ సురేష్ అన్నారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా క్రిష్ణగిరి కస్తూరి బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా మందులను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే నులిపురుగులను నివారించాలని ఆయన అన్నారు. 1 నుండి 19 ఏళ్ల లోపు చిన్నారులు యువతలో నులిపురుగుల కారణంగా ఎదుగుదల మందగించడం, నీరసం, రక్తహీనత, వంటి రుగ్మతాలు వస్తున్నాయన్నారు. నులిపురుగులను నివారించేందుకు తప్పనిసరిగా ఆల్బెండజలు మాత్రలు వేసుకోవాలని వారికి సూచించారు. అపరిశుభ్రత వల్లే నులిపురుగులు సంక్రమిస్తాయని, వ్యక్తిగత శుభ్రత పాటించడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా ప్రిన్సిపల్ చైతన్య ప్రవంతి, వైద్యసిబ్బంది గజేంద్రారెడ్డి, పద్మావతి పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

హొళగుందలో పిచ్చికుక్కల బెడద..

విశాలాంధ్ర - హొళగుంద : మండల కేంద్రంలో పిచ్చికుక్కల బెడద అధికంగా ఉన్నదని ప్రజలు ఆందోళన చెందారు. స్థానిక బుడగ జంగాల కాలనీ, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద తిరుగుతున్న పిచ్చి కుక్కలను ప్రజలు మంగళవారం చంపేశారు. పిచ్చి కుక్కలు వీధుల్లో విచ్చలవిడిగా తిరగడం వల్ల పిల్లలకు కాటు వేస్తుందని భయంతో తిరిగామని ప్రజలు వాపోయారు. విద్యార్థులకు పిచ్చికుక్క కాటు వేస్తే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా మారుతుంద ని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. సొంత మార్కెట్, బీసీ, ఈ బీసీ కాలనీలో కుక్కల బెడద అధికంగా ఉన్నదని కుక్కల అధికంగా గుంపులు గుంపులుగా ఉన్నాయని, కుక్కల అరపు వల్ల రాత్రి వేళల్లో సక్రమంగా నిద్రించ లేక పోతున్న ప్రజలు స్పష్టం చేశారు. వీధికి కొలను ఏరివేతకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

గాదెప్ప ఆకాల మృతి

విశాలాంధ్ర -ఆలూరు: మండలం ముసనపల్లి గ్రామానికి చెందిన గాదెప్ప ఆ గ్రామంలో బేర్ ఫుడ్ టెక్నీషియన్ విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం అకాల మృతి చెందారు. ఇంట్లో నుంచి గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆఫీసుకు వెళుతుండగా ముసనపల్లి గ్రామ చివరన హఠాత్తుగా సొమ్మసిల్లి పడడంతో ఆదోని పట్టణం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మరణవార్త విన్న ఆయన భార్య, పిల్లలు, కుటుంబ సభ్యుల రోదనలు,మిన్నంటాయి. గ్రామంలో వారందరి మనస్సులు కలచివేశాయి. గాదెప్ప మృతి పట్ల ఏపీడిఓ పకీరప్ప, ఏపీవో శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది, క్లస్టర్ ఉపాధి హామీ సిబ్బంది, పార్థివదేహానికి పూలమాలలు వేనివాళులు అర్పించారు.

నిబంధనలు పాటించి, అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర - ఆదోని : ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించి, అభివృద్ధికి సహకరించాలి ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. మంగళవారం ఆదోని మున్సిపల్ కార్యాలయంలో, కుడా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం ద్వారా మాత్రమే ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలన్నారు. పట్టణాలు, గ్రామాల మధ్య సమన్వయం కలిగించి మౌలిక వసతులను మెరుగుపరచడం, అక్రమ నిర్మాణాలను అరికట్టడం, పచ్చదనం పెంపు వంటి అంశాల్లో చురుకైన పాత్ర వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ తిమ్మక్క, ప్లానింగ్ ఆఫీసర్లు విజయ భాస్కర్, మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

మూడోసారి పంపన్న గౌడ్ ఎన్నిక

విశాలాంధ్ర - నందవరం: సీపీఐ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులుగా మూడోసారి పూలచింత గ్రామానికి చెందిన పంపన్న గౌడ్ ఎన్నికయ్యారు. ఆగస్టు 9, 10 తేదీల్లో కర్నూలులో జరిగిన 24వ జిల్లా మహాసభలలో ఎన్నుకోవడం జరిగింది. ఆయన ఎన్నో ఏళ్లుగా సిపిఐ పార్టీలో ఉంటూ, గ్రామ స్థాయి నాయకుడి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ పదవుల్లో పని చేసి, ప్రస్తుతం ఎమ్మిగనూరు మండల అధ్యక్షులుగా ఉంటూ నేడు జిల్లా స్థాయిలో మరోసారి కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న తులశీధర్ రెడ్డి

విశాలాంధ్ర - ఓర్వకల్లు: మండలం నన్నూరు గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన కొట్టాల తులసిధర రెడ్డి, బెంగు ఊరు మద్దయ్య, బోరెల్లి శ్రీనివాసులుతో పాటు 50 కుటుంబాలు టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గౌరు వెంకట రెడ్డి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, పాణ్యం నియోజక వర్గం యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి, మండల నాయకులు బి.విశ్వేస్వర రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరందరిని గౌరు చరిత వెంకట రెడ్డి దంపతులు తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి, సాధారంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు హబీబ్ ఖాన్, గార్డిమల్ల శ్రీనివాసులు, కురువ లక్ష్మన్న, గొల్ల కిరణ్, నాయుడు, వెంకటేశ్వర్లు, కురువ లింగన్న, మధు, రామాంజనేయులు, కురువ సురేష్, శేక్ష, కొత్తూరు జహంగీర్, తెలుగు వీరేష్, పింజరీ గొకరి, రఫీ గనిమియ తదితరులు చేరారు. ఈ కార్యక్రమం పాణ్యం టీడీపీ బీసీ సెల్ నాయకులు తలారి విజయుడు, నంద్యాల జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఖాజామియా మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మండల కోఅప్షన్ మెంబర్ షాంశుద్దీన్, కె.రాంభూపాల్ రెడ్డి, పుడిచర్ల రాజన్న పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర- ఆలూరు: భారత జాతీయ పథకాన్ని ప్రతి పౌరుడు ఇంటిపై ఎగరవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటుకోవాలని ఆలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ పార్వతి పిలుపునిచ్చారు. మంగళవారం ఆలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి వారి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ ర్యాలీని ఫైర్ స్టేషన్ మీదుగా పాత బస్టాండ్ వరకు జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగ, వందేమాతరం అంటూ నినాదాలతో తిరిగి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది రంగన్న, ఈరన్న, సుబ్బారెడ్డి, లక్ష్మి, రాఘవరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల హక్కులను కాలరస్తున్న జీవోలను రద్దు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎద్యుకేషన్: ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కర్నూలు నగరంలో సీఆర్ భవనం నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మాజీ కార్యదర్శులు కె.జగన్నాథం, ఎస్. మునెప్ప ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. మాజీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శులు, కె.జగన్నాథం ఎస్.మునెప్ప ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. షాబీర్ బాషలు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కు అన్నారు. విద్యా సంస్థల్లోకి విద్యార్థి నాయకులు రాజకీయ పార్టీలు అనుమతులేదని తీసుకువచ్చిన జీవోలు ఎవరికోసం, ఎవరి లబ్ధి కోసమని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని కోరారు. యువగళం పాదయాత్రలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారంలోకి వస్తే వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయకుండా జీవో నెంబర్ 107, 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు రాబోయే కాలంలో నిర్వహించేందుకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. నేడు ఉదయం 10 గంటలకు స్థానిక సీపీఐ కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తల సేమియా పిల్లలకు బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తదాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, శ్రీనివాసులు, చంద్రశేఖర్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శి, అభి, అశోక్, మహిళా నాయకురాలు, అక్షర, పండు, మేసి, నగర నాయకులు, జెశ్వంత్, వరుణ్, ఉస్మాన్, మహీంద్రా, సాయి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

ఎమ్మిగనూరులో..

నందవరంలో..

పత్తికొండలో..

గోనెగండ్లలో..

మంత్రాలయంలో..

సీపీఐ జిల్లా కార్యదర్శిగా బి.గిడ్డయ్య ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం

విశాలాంధ్ర -పత్తికొండ: సిపిఐ జిల్లా కార్యదర్శిగా బి.గిడ్డయ్య మూడవసారి ఎన్నిక కావడం పట్ల ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, ఏపీయూడబ్ల్యూజే నియోజక వర్గ అధ్యక్షులు ఎం.సాలు రంగడు, గౌరవ అధ్యక్షులు ఎం.రంగన్న, సలహాదారులు ఎం.నాగరాజులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక చదు వుల రామయ్య భవనంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యను, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రాజా సాహెబ్ ను శాలువా, పూలమాలల తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమాలు చేపట్టే బి.గిడ్డయ్య కర్నూలు నగరంలో రెండు రోజులపాటు జరిగిన 24వ జిల్లా మహాసభలలో జిల్లా కార్యదర్శిగా మూడవసారి ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు గిడ్డయ్య గౌడ్, కాశీ, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, పెద్ద ఈరన్న, ఏపీ యూడబ్ల్యూజే నియోజకవర్గ కార్యదర్శి ఓబులేసు, మండల అధ్యక్షులు మధ్యాహ్న మయ్య, నాయకులు చిన్న గిడ్డయ్య, హనుమంతు, రమేష్, షేక్షావలి, రాజశేఖర్, రాజు, షఫీ పాల్గొన్నారు.

అధిక వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఆస్పరి : మండలంలో కురుస్తున్న అధిక వర్షాల వలన నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సహాయ కార్యదర్శి కృష్ణమూర్తిలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రామేశ్వర రెడ్డికి సిపిఐ, ఏపీ రైతు సంఘం నాయకులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న అధిక వర్షాల వలన హంద్రీనీవా ఉప్పొంగి ప్రవహించడంతో పరివాహ చుట్టుపక్కల ఉన్న గ్రామాలు ముత్తుకూరు, పుట్టుకలమర్రి, వలగొండ, కైరుప్పల, కారుమంచి గ్రామాల్లో రైతులు వేసిన పత్తి, జొన్న, సజ్జ, వచ్చిమిర్చి, ఉల్లి తదితర పంటలు పూర్తిగా దెబ్బ తినడంతో రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. వెంగలాయ దొడ్డి చెరువు చుట్టు పక్కల ఉన్న కల్లపర్రి, దొడగొండ, బైలుపత్తికొండ, గార్లపెంట తదితర గ్రామాల రైతులు కూడ తీవ్రంగా నష్ట పోయారన్నారు. రెవిన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంట పరిశీలన చేసి యుద్ధ ప్రాతిపాదికన సహాయక చర్యలు చేపట్టి, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి హనుమంతు, సిపిఐ నాయకులు రంగప్ప, గోవిందు, రవి, రామకృష్ణ, పులి, పాండు పాల్గొన్నారు.

ఇదేమి రోడ్డు బాబోయ్.. రోడ్డు మీద జారి పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర - హొళగుంద : స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి బస్టాండ్, సినిమా రోడ్డు వరకు రోడ్డు అధ్వానంగా మారి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఆర్ అండ్ బీ రోడ్డు అయినప్పటికీ అధికారులు ఏమి చేయలేక పోతున్నారని ప్రజలు విలేకరుల ముందు ఆవేదన చెందారు. గతంలో రోడ్డుకు వేసిన చిగురుమట్టి వల్ల బాటాసార్లు జారిపడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వర్షం వస్తే చాలు రోడ్డు గుంతల మయంగా, చిత్తడిగా, బురద కుంటలగా మారిందని రోడ్డు మీద మేము ఎలా ప్రయాణించాలని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. రోడ్డు మరమ్మతు చేయాలంటూ సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న దున్నపోతు మీద వర్షం కురిసినట్లు అనే చందనతో ఉందని ప్రజలు విమర్శించారు. ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు ఎంతో అనుకూలమైన రోడ్డు అద్వానంగ ఉండడంతో ప్రజలు నానావస్థలు పడి గ్రామాలను చేరుకుంటున్నారు. రోడ్డు గుంతల మయంగా కావడంతో వాహనాలు గుంతలో పడి వాహనాల పరికరాలు ఊడిపోతున్నాయని దీనివల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని వాహనాల డ్రైవర్లు, యజమానులు తెలిపారు. రోడ్డు మీద తిరగాలంటే గగనంగా ఉన్నదని రోడ్డుమీద ఎంతో జాగ్రత్త వహించి తిరగాలని లేకపోతే కిందపడితే అధోగతిని ప్రజలు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వెంటనే కొత్త రోడ్డు వెయ్యాలని ప్రజలు డిమాండ్ చేశారు. రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారడంతో ఇదేమి రోడ్డు బాబోయ్ అంటూ ప్రజలు హుసురుమంటూ నడుస్తున్నారు.

సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: సమాజాభివృద్ధికి తమవంతు బాధ్యతగా స్వచ్ఛంద సంస్థలు ముందుండాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రంలో కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష అధ్వర్యంలో నాన్ పబ్లిక్ హెల్త్ కార్మికులకు కమిషనర్ రెయిన్ కోట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల సంతోష్ నగర్ 1200 ఎంఎం పైప్‌లైన్ మరమ్మత్తులకు గురైన సమయంలో వానని సైతం లెక్కచేయకుండా రాత్రింబవళ్లు కార్పొరేషన్ సిబ్బంది కష్టపడ్డారన్నారు. తమ సిబ్బంది పనితనాన్ని గుర్తించి కేపియస్ స్వచ్ఛంద సంస్థ కార్మికులకు రెయిన్ కోట్స్ ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్మికుల కష్టానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తాయన్నారు. కేపియస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి సమాజాభివృద్ధికి తమ వంతు బాధ్యతగా అనేక సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. మున్ముందు మరిన్ని కార్యక్రమాలను చేపట్టేందుకు ముందు ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిఈఈ గిరిరాజ్, నరేష్, ఏఈ జనార్ధన్, కేపియస్ సభ్యులు హరినాథ్ గౌడ్, శ్రీనివాసులు, కార్మిక నాయకులు మనోహర్, వెంకటేశ్వర్లు, సమీర్ లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, ఆగస్టు 2025

వాడవాడలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ప్రజల్లో దేశభక్తి ఉట్టిపడేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. మంగళవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పురస్కరించుకొని టెక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీని రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారితో కలిసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ దేశమంతా ప్రజలు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు ఉత్సాహంగా జరుపుకుంటున్నారని, ప్రతి ఒక్కరూ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల జీవిత గాధలను గుర్తు చేసుకుని దేశ అభివృద్ధికి పునరంకితమవ్వాలని పిలుపు నిచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలో నిర్వహించిన భారత జాతీయ జెండా భారీ ర్యాలీలో వివిధ పాఠశాలల విద్యార్థులు, జిల్లాధికారులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకోవడం సంతోషదాయకమన్నారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు జిల్లా అధికారులు కలిసి 100 మీటర్ల జాతీయ పతాకంతో టెక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్ నందు ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పర్యాటక అధికారి సత్యనారాయణ, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో కిడ్నీ మార్పిడి విజయవంతం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మంగళవారం ఉదయం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల డాక్టర్లు కిడ్నీ మార్పిడి విజయవంతం చేశారు. కిడ్నీ మార్పిడి సర్జరీ ఆపరేషన్ విజయవంతమైన సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి యందు ఇప్పటి వరకు 5 ట్రాన్స్ ప్లాంట్ సర్జరీలు చేశామని అన్నారు. జూలై 17న డయాలసిస్ రోగికి కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ చేశామని, వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నాడని, ఇందుకు కృషి చేసిన అవయవ దాత కుటుంబానికి, యూరాలజీ, నెఫ్రాలజీ, అనస్థీషియా విభాగపు వైద్యులకు అభినందనలు తెలిపారు. కిడ్నీ సమస్యతో బాధపడుతూ డయాలసిస్ చేయించు కుంటూ ఉన్న వ్యక్తి జీవన్ దాన్‌లో రిజిస్ట్రేషన్ చేయించు కోవడం ద్వారా అతనికి బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి కిడ్నీ జీవందాన్ ద్వారా అలాట్ చేయడం జరిగింది. తరుణ్(21) కొత్తబనుక చర్ల గ్రామం, పాములపాడు మండలంకు చెందినవారు. ఈ అబ్బాయికి యాక్సిడెంట్ అవ్వడంతో కర్నూలు మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ 16వ తేదీన బ్రెయిన్ డెత్ అయ్యారు. జీవనదాన్ వెబ్ సైట్ యందు రిజిస్ట్రేషన్ చేయించుకున్న పేషెంట్ గుర్రం గిరిధర్ (22) దేవన కొండ మండలం కరివేముల గ్రామానికి చెందినవారు. ఈయనను జూలై 7 వ తేదీన అడ్మిషన్ చేసి, కిడ్నీ సర్జరీ 17 న అతనికి ప్రభుత్వ సర్వజన వైద్యశాల వైద్యులు విజయవంతంగా కిడ్నీ ట్రాన్స్పరెంట్ చేయడం జరిగిందని, సదరు వ్యక్తి చక్కటి ఆరోగ్యంతో ఉన్నారని, అవయవదానంపై ప్రజలకు అవగాహన అవసరమని మరణంలో మరో 6,7 మందికి ప్రాణదానం చేయొచ్చని తెలిపారు. ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్ కొరకు అవసరం ఉన్నవారు జీవనదాన్ వెబ్ సైట్ యందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ బయట వ్యక్తులను సంప్రదించడం మంచిది కాదని జీవన్ దాన్ వ్యవస్థ అంతా పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ చేశామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నెఫ్రాలజీ విభాగపు వైద్యులు డా.జిక్కి డా.అనంత్, డా.వెంకటప్ప రెడ్డి, డా.శ్రీధర్ శర్మ, యూరాలజీ ఇంచార్జీ ఇన్చార్జి ప్రొఫెసర్ డా.ముత్యశ్రీ, డా.బాల రవితేజ, ఆసుపత్రి ఇంచార్జీ సిఎస్ఆర్ ఎంఓ డా.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలితోనే నులిపురుగుల నిర్మూలన సాధ్యం

విశాలాంధ్ర - ఆదోని : ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా నులిపురుగుల సమస్యను పూర్తిగా నిర్మూలించవచ్చని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. మంగళవారం ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హై స్కూల్‌లో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పిల్లల్లో శుభ్రత, పరిశుభ్రత అలవాట్లు పెంపొందించడంతో పాటు, సక్రమమైన ఆహారపు అలవాట్లు పాటించడం ద్వారా నులిపురుగుల వ్యాధిని నివారించ వచ్చన్నారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ అవగాహన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని సమాజంలో ఆరోగ్యంపై జాగృతి తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. డిప్యూటీ డైరెక్టర్ రంగనాథరావు, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, డిప్యూటీ డిఎంహెచ్వో రఘురాం రెడ్డి మెడికల్ ఆఫీసర్ షాహినాజ్ బేగం, మున్సిపల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్, డీపీఎంఓ సీతరాముడు, ప్రధానోపాధ్యాయుడు ఫయాజ్ అహ్మద్ సూపర్ విసర్స్ మేరీ అరుణ, జ్ఞానేశ్వర్, మధు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి ఎంపీల అరెస్టు అక్రమం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ఇండియా కూటమి ఎంపీల అరెస్టు అక్రమమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. నంద్యాల పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బొమ్మలసత్రం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్రంలోని ఈసీని కలవడానికి వెళుతున్న ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, వాయినాడు ఎంపీ ప్రియాంక గాంధీతో పాటు పలువురు ఇండియా కూటమి ఎంపీలను ఢిల్లీలో పోలీసులు అదుపులోకి తీసుకోవటాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతల అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని, ఎన్నికల కమిషన్ తప్పులను నిలదీస్తుంటే వారిని అరెస్టు చేస్తారా, ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలను జేబు సంస్థలుగా మార్చుకున్న బీజేపీ ఇప్పుడు ఎన్నికల కమిషన్‌ను తన అధికారం కోసం వాడుకుంటోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి చింతలయ్య, శ్రీశైలం నియోజకవర్గం కన్వీనర్ రవిబాబు, జిల్లా సెక్రెటరీ చాబోలి సలాం, ఆనందరావు, మైనార్టీ నాయకులు అహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ పనులు పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : ఎమ్మిగనూరు మునిసిపల్ కమిషనర్ ఎస్.గంగిరెడ్డి మంగళవారం సాయంత్రం పట్టణం లోని తేరు బజారు, షరాఫ్ బజార్, పార్క్ రోడ్డు, కర్నూలు బైపాస్ రోడ్డు, కమిటీ రోడ్ పలు ఏరియాల్లో పారిశుధ్య పనులు పరిశీలించడం జరిగింది. పారిశుద్ధ పనులకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె: ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం నాడు పట్టణంలోలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించడం జరిగింది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

నులి పురుగుల నివారణకు సహకరించాలి

విశాలాంధ్ర - హొళగుంద: విద్యార్థులకు కడుపులో నులిపురుగుల నివారణకు అందరూ సహకరించాలని సిహెచ్ఓ చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. మార్లమడకి పాఠశాలలో మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రను వేశారు. సీహెచ్ఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనకోరారు. ఆరోగ్య సమస్యలు ఏమి వచ్చిన సంబంధిత వైద్య సిబ్బందిని, వైద్యాధికారులను సంప్రదిస్తే ఉచితంగా వైద్య చికిత్స అందిస్తామని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి అనారోగ్యం రాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని నులిపురుగుల నివారణకు ఉచితంగా మాత్రలు ఇస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని పదివేల 36 మంది విద్యార్థులకు నులి పురుగుల మాత్రలను వేశామని అన్నారు. సిహెచ్ఓ అబ్దుల్ కరీం, హెడ్మాస్టర్, ఆశా వర్కర్, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

679 ఎకరాలలో కంది పంట సాగు

విశాలాంధ్ర - సి.బెళగల్: మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రైతులు 679 ఎకరాల్లో కంది పంటను సాగు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ తెలిపారు. మంగళవారం సి బెళగల్ 2వ రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుందని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కంది పంటలను పరిశీలించారు. ప్రస్తుతం మండలంలో 679 ఎకరాల్లో కంది పంట విస్తీర్ణం సాగైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈవో హిమబిందు వీఏ ఆసిఫ్, రైతు సోదరులు పాల్గొన్నారు.

అసంబద్ధ నిర్ణయాలు.. ప్రభుత్వ విద్యారంగానికి తీరని శాపాలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: అధికారుల అసంబద్ధ నిర్ణయాలు, ప్రభుత్వ విద్యారంగానికి తీరని శాపాలుగా మారాయని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అజాంబేగ్‌లు అన్నారు. ఎస్టీయూ బేతంచెర్ల ప్రాంతీయ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఎం.అజాం బేగ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంఈఓ-1 పోస్టులను ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్న పాఠశాల సహాయకులతో భర్తీ చేయడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న మండల విద్యాశాఖాధికారి-2 గజిటెడ్ హోదాతో ఉన్నారని, మరి మండల విద్యాశాఖ అధికారి-1 నాన్ గెజిటెడ్ కావడం వింత కాదా అని నిలదీశారు. ఉపాధ్యాయుల కామన్ సర్వీస్ నిబంధనలకు సంబంధించిన ఉత్తర్వులు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో పెండింగ్లో ఉండగా, ఏకపక్షంగా అధికారులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పాఠశాల సహాయకులను మండల విద్యాశాఖ అధికారులుగా నియమించడంలో విద్యాశాఖ అధికారుల వైఖరిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు పుల్లయ్య, పాపారాయుడు, మండల ఆర్థిక కార్యదర్శి క్రిష్ణ, సీనియర్ నాయకులు ఆదినారాయణ, సుబ్బారెడ్డి, రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతోనే మెరుగైన ఆరోగ్యం

విశాలాంధ్ర - చాగలమర్రి: చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే నులిపురుగులను నిర్మూలించడం అత్యంత ముఖ్యమని జిల్లా ప్రోగ్రామ్ అధికారి అంకిరెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా చాగలమర్రి పట్టణంలోని 10,11 అంగన్‌వాడీ కేంద్రాలు,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కస్తూరిభా పాఠశాలలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు ఇమ్రాన్, ఎంపీహెచ్ఈఓ శివరామయ్య, డిప్యూటి డివైహెచ్ఈఓ విజయ భారతి, సూపర్ వైజర్ రాంలింగారెడ్డి, హెచ్ఏ మనోహర్, హెచ్ఎంలు, ఆరోగ ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణ పరిధిలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు మంగళవారం జాతీయ అని నులిపురుగుల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యు.వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగులు రక్తహీనతకు కారణమౌతాయని, వాటిని ఆల్ జెండజోల్ మాత్రలతో అరికట్టడం అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఇ.వి.భాస్కర రెడ్డి, ఎ.కృష్ణ దాసు, బి. నాగేశ్వర్ రెడ్డి, అన్నపూర్ణ, లక్ష్మీదేవి, సంటి రెడ్డి, రమణారెడ్డి, నరేంద్రనాథ్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీఎన్జీవో అధ్యక్షులు వీసీహెచ్ వెంగల్ రెడ్డికి పదవీ విరమణ సన్మానం

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : జులై 31న పదవీ విరమణ పొందిన ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వీసీహెచ్ వెంగల్ రెడ్డి సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఏపీ ఎన్జీవోస్ నగర కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం నుంచి బిల్లా గేట్ శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రదర్శనలో భాగంగా జరిగిన రోడ్ షోలో ఏపీ ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు విసిఎస్ వెంగల్రెడ్డి జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ఉద్యోగులకు వాహనంపై నుంచి అభివాదం చేస్తూ శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. ర్యాలీ సందర్భంగా ఉద్యోగులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరం జరుపుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విసిహెచ్ వెంగల్ రెడ్డి దంపతులను గజమాలతో అతిథులు ఏపీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణలు, ఏపీఎన్జీవో సంఘం సహా ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఏపీ ఎన్జీవోస్ సంఘంలో వి సి హెచ్ వెంగల్ రెడ్డి వివిధ స్థాయిలో పదవులు చేపట్టి అంచలంచెలుగా ఎదిగి, జిల్లా అధ్యక్షునిగా 20 ఏళ్లు ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ద్వారా ఉద్యోగులకు అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. విధుల నిర్వహణలో ట్రెజరీస్, అకౌంటు విభాగం నందు ఎలాంటి మచ్చ లేకుండా సేవలందించారన్నారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రిస్టఫర్ దేవకుమార్, గుట్టపాటి రామకృష్ణారెడ్డి, గువ్వల రామకృష్ణారెడ్డి, నగర కమిటీ అధ్యక్షులు కాశన్న, ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం నాడు ఈ నెల 10 వ తేదీన తెలంగాణ రాష్ట్రం, మహబూబ్ నగర్‌లో హనుమాన్ కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో పాల్గొని బంగారు పతకాలు గెలిచి, ఛాంపియన్ ట్రోఫి కైవసం చేసుకున్న బనగానపల్లికు చెందిన బాషా కరాటే అకాడమికి చెందిన 12 మంది విద్యార్థులైన (కరాటే క్రీడాకారులు) వినయశ్రీ, హరికేతన్, హంజా, అఫ్ఘ, గౌస్, కార్తికేయ, జాహ్నవి, మెస్సికా, అజమ్, ఫిదాలను ఈ నెలలో ఆళ్లగడ్డలోని, ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి నందు నిర్వహించిన యోగా పోటీలలో రన్నరప్‌గా నిలిచిన బనగానపల్లెకు చెందిన ఫిరోజ్ బాషను మంత్రి సతీమణి బీసీ ఇందిర రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా బనగానపల్లెలో కరాటే, యోగా, బాక్సింగ్ ఛాంపియన్‌లుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న మాస్టర్ బాషాపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా చురుకుగా పాల్గొని, తమ క్రీడా ప్రతిభతో బనగానపల్లెకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలని అభిలషించారు.

తూతూమంత్రంగా ప్యాచ్ పనులు చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల పరిధిలోని కంబలదిన్నె - ఎమ్మిగనూరు ప్రధాన రహదారికి ప్యాచ్ పనులు చేసిన కాంట్రాక్టర్ల పేర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని మంగళవారం రాయలసీమ అభ్యుదయ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఆదోని డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖాజా, కృష్ణ మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా ఉరుకుందుకు వెళ్లే భక్తులు, వాహనదారులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎమ్మిగనూరు నుంచి కంబలదిన్నె గ్రామం వరకు ప్యాచ్ పనుల నిమిత్తం రూ.16 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. కాంట్రాక్టర్ ప్యాచ్ పనులు చేయకుండా తూతూమంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. కల్లుకుంట నుంచి కంబలదిన్నె, పెద్దకడబూరు నుంచి మేకడోన గ్రామాలకు రోడ్డు మరమ్మతులు ఆరు నెలలు తిరగక ముందే కంకర తేలి పూర్తిగా ధ్వంసం అయ్యాయని విమర్శించారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు బూడిదలో పోసిన పన్నీరుగా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి నాసిరకం రోడ్లు వేసిన కాంట్రాక్టర్ల పేర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆర్ అండ్ బీ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హక్కులపై విషం చిమ్మిన చీకటి జీవోను రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : కార్పొరేట్ విద్యాసంస్థల ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన చీకటి జీవోను తక్షణమే రద్దు చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్, పిడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్ర బాబు, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు ఖాదర్, ఎన్ఎస్‌యుఐ తాలూకా అధ్యక్షులు రంగ స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో కేవిపిఎస్ కార్యాలయం లో వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల హక్కులను హరించేలా ప్రభుత్వ పాఠశాలల్లోకి, జూనియర్ కళాశాలల్లోకి విద్యార్థి సంఘాలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం ఆగస్టు ఒకట వ తేదీన విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని అన్నారు. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలను మూసివేసే జీవో నెంబర్ 18,19 రద్దు చేయాలని. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉత్తర్వులను ఉప సంహరించుకోవాలని ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నరసింహ రెడ్డి, ఇమ్రాన్, రాజు, జనార్దన్, మొదలైన వారు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లలో అలసత్వం వహిస్తే చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరపాలకకి ప్రధాన ఆర్థిక వనరైన పన్నుల వసూళ్లలో అధికారులు, సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణతో కలిసి రెవెన్యూ అధికారులు, అడ్మిన్ కార్యదర్శులతో పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సర ముగిసే నాటికి బకాయిలు ఉన్న ఆస్తి పన్నులను వెంటనే వసూలు చేయాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించిన సంబంధిత వారిపై చర్యలు తప్పవన్నారు. మొండి బకాయిల జాబితా అధికంగా ఉన్న అధికారులు, అడ్మిన్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అడ్మిన్‌లు సహచర కార్యదర్శులతో కలిసి ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లపై ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. భౌగోళిక సమాచార వ్యవస్థ ఆధారంగా ఆస్తి పన్నులను క్రమబద్ధీకరించాలని, జాప్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో ఆర్వో వాజిద్, ఆర్ఐ జీఎం శ్రీకాంత్, తిప్పన్న, సుహైల్, రాజు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : దేశ భవిష్యత్తు నేటి యువతపై ఆధారపడి ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం జాతీయ యువత దినోత్సవం సందర్భంగా స్థానిక టీఎస్ ఫంక్షన్ హాల్ నందు విద్యార్థులతో ఆస్క్ అఖిల అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను ఎమ్మెల్యే అఖిల ప్రియ దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రభుత్వ వైద్యశాలలో సరైన వైద్యం అందడం లేదని, గ్రామీణ ప్రాంతాలలో రవాణా సౌకర్యానికి రోడ్లు సరిగా లేవని, విద్యా వ్యవస్థలో విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కల్పించే దిశలో కృషి చేయాలని, అలాగే నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పన దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి, కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ మల్లేశ్వర్ రెడ్డి, ప్రజ్ఞా విద్యా సంస్థల కరస్పాండెంట్ హేమలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తమ లక్ష్యమని ఆల్ ఇండియా యువజన కాంగ్రెస్ కార్యదర్శి నాగ మధు యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సన్మాన సభలో నాగ మధు యాదవ్ మాట్లాడుతూ నేను బాల్యం నుండి కాంగ్రెస్ వాదినని ఎన్ఎస్‌యుఐ విద్యార్థి విభాగంలో పని చేశానని జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షునిగా రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షునిగా పనిచేశానని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపైన పోరాటాలు చేశామని అనంతరం నా సేవలను గుర్తించి అధిష్టానం నన్ను జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించినందుకు తమ యువ నాయకులు రాహుల్ గాంధీకి, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ కి, జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ భానుకి, యువజన కాంగ్రెస్ ఇన్చార్జి కృష్ణ అల్వార్కి, పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి, సిడబ్ల్యుసి సభ్యులు యన్ రఘువీరా రెడ్డికి, కాంగ్రెస్ పెద్దలు కెవిపి రామచంద్ర రావుకి, గిడుగు రుద్రరాజుకి, కొప్పుల రాజుకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం తనను గుర్తించి పదవి ఇచ్చి దేశంలో ఏ ప్రాంతానికైనా వెళ్లేందుకు అవకాశం కల్పించినందులకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేస్తానని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనకై యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా పోరాడుతానని వచ్చే ఎన్నికలలో యువతను సన్నద్ధం చేసి దేశంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలియజేశారు. కేంద్రంలో దొంగ ఓట్లతో బీజేపీ ప్రభుత్వం గద్దెనెక్కి పాలిస్తుందని దేశ ప్రజలందరికీ తెలిసిపోయిందని ఓటు హక్కు మానవుని జన్మ హక్కు అని అలాంటి ఓటును ప్రధాని మోదీ ఎన్నికల కమిషన్ దుర్వినియోగం చేశారన్నారు. ముందుగా నాగ మధు యాదవ్ బళ్లారి చౌరస్తా నుండి యువజన కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ విభాగాల ఆధ్వర్యంలో ఆహ్వానం పలికి అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి రాజవిహార్ సెంటర్ నందలి ఇందిరా గాంధీ విగ్రహమునకు, కోట్ల సర్కిల్ నందలి కోట్ల విజయ భాస్కర రెడ్డి విగ్రహమునకు, పార్టీ కార్యాలయం ముందు దామోదరం సంజీవయ్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ కార్యాలయమునకు రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, యువజన సంఘాలు ఎన్ఎస్‌యుఐ విభాగాలు అభిమానులు పాల్గొన్నారు.